ప్రజాశక్తి
మంగళవారం 1 అక్టోబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న కార్మిక, రైతు నాయకులు

నేటి నుంచి

విశాఖ ఉక్కు పరిరక్షణ దీక్షలు

- దీక్షలను జయప్రదం చేయాలి
- కేంద్ర కార్మిక, రైతు, విద్యార్థి సంఘాల నేతల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విశాఖ ఉక్కు పరిరక్షణకు ఈ నెల 1, 2, 3 తేదీలలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన దీక్షలను జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక, రైతు, విద్యార్థి సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఒంగోలు సిఐటియు కార్యాలయంలో సోమవారం కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి యువజన సంఘాల సమావేశం జరిగింది. సమావేశానికి సంయుక్త కిసాన్‌మోర్చా చుండూరు రంగారావు అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్‌పరం చేయాలని ఆలోచిస్తుందని, ప్రైవేట్‌పరం కాకుండా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ప్రజాసంఘాలు అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ నెల 1 నుంచి నిరసన దీక్షలు చేపట్టాలని సమావేశం అభిప్రాయబడింది. ఒకటో తేదీన యువజన, విద్యార్థి సంఘాలు, 2న కార్మిక సంఘాల ఐక్య వేదిక, 3న రైతుసంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు జరుగుతాయని తెలిపారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, జిల్లా కార్య దర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జజ్జూరి జయంతి బాబు, పమిడి వెంకటరావు, ఎపి రైతు సం ఘం కార్యదర్శి కె.వీరారెడ్డి, ఏఐయఫ్‌టియు న్యూ జిల్లా కార్యదర్శి ఎంఎస్ సాయి, ఐఎఫ్ టియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ మోహన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, వీరాస్వామి, సిఐటియు నగర కార్యదర్శి తంగరాల మహేష్ పాల్గొన్నారు.

డెంగీ పంజా..!

- జిల్లావ్యాప్తంగా సుమారు 220 కేసులు నమోదు
- సమాచారమివ్వని ప్రైవేట్ హాస్పిటళ్లు..
- అంతంత మాత్రంగా ఫీవర్ సర్వే
- చోద్యం చూస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఓ వైపు వైరల్ ఫీవర్స్‌తో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ కుటుంబాల్లో ఇద్దరు, ముగ్గురు చొప్పున విషజ్వరాలతో అల్లాడిపోతున్నారు. మరో వైపు చాప కింద నీరులా డెంగీ జర్వం విస్తరిస్తోంది. జిల్లావ్యాప్తంగా సుమారు 220 డెంగీ కేసులు నమోదు కావటం వ్యాధి తీవ్రతను తెలియజేస్తోంది. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో నమోదవుతున్న కేసులపై ఆయా హాస్పిటల్స్ వైద్య, ఆరోగ్య శాఖకు సమాచారం ఇవ్వటం లేదు.

జిల్లాలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. సాధారణ జ్వరాలతో పాటు జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్స్‌తో హాస్పిటల్స్‌కు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు జ్వరాలు, వైరల్ ఫీవర్స్‌తో వచ్చే వారి సంఖ్య 20- 30 శాతం పెరిగింది. జ్వర పీడితులతో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ కిటకిటలాడుతున్నాయి. జిల్లాలో సాధారణ జ్వరాలు 3,27,435 కేసులు నమోదయ్యాయి. మలేరియా పాజిటివ్ కేసులు 14, చికున్ గున్యా కేసులు 2 నమోదయ్యాయి. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రకారం కేవలం రెండు వేల వైరల్ ఫీవర్స్ కేసులు నమోదు కాగా ఇవి వాస్తవంగా వేల సంఖ్యలో ఉండటం గమనార్హం. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులకు జ్వర పీడితులు క్యూ కడుతున్నారు.

జిల్లాలో విస్తరిస్తున్న డెంగీ

జిల్లాలో డెంగీ కేసుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. జిల్లాలో ఇప్పటివరకూ మొత్తం 220 డెంగీ కేసులు నమోదు కావటం వ్యాధి తీవ్రతకు అద్ధం పడుతోంది. 2023లో 105 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. 2024లో ఇప్పటి వరకు 220 కేసులు నమోదయ్యాయి. ఒంగోలు, కొత్తపట్నం, టంగుటూరు, శింగరాయకొండ, కొండపి, సంతనూతలపాడు, చీమకుర్తి, పొదిలి, మార్కాపురం, యర్రగొండపాలెం, కనిగిరి మండలాలలో డెంగీ కేసులు నమోదవుతున్నాయి. వైరల్ ఫీవర్స్, డెంగీ వ్యాధికి చికిత్సను అందించేందుకు ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల(జిజిహెచ్)లో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయటం ▶ 2లో

ప్రభుత్వం మాది..

కానీ అధికారం మాది..!

- టిడిపి, వైసిపి సభ్యుల మధ్య మాటల యుద్ధం
- మార్కాపురం కౌన్సిల్‌లో ఆధిపత్య పోరు ఆరంభం..!
- పనులు అడ్డుకోవడంపై వాగ్వాదం

మాట్లాడుతున్న చైర్మన్ చిర్లంచెర్ల, కౌంటర్ ఇస్తున్న వైస్ చైర్మన్ ఇస్మాయిల్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో ఆధిపత్య పోరు సాగుతోంది. టిడిపి-వైసిపి కౌన్సిలర్ల మధ్య మాటల యుద్ధం జరిగింది. తాజాగా సోమవారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఆధిపత్య పోరుకు వేదికగా నిలిచింది. టిడిపి కౌన్సిలర్లు ప్రభుత్వం తమదంటే.. వైసిపి వాళ్లు మున్సిపాలిటీలో అధికారం తమదని వాగ్వావాదానికి దిగారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 24 అంశాలతో కూడిన అజెండాను ప్రవేశపెట్టారు. అందులో కొన్నింటిని మాత్రమే ఆమోదించారు. అజెండాలోని 1, 2, 5, 6, 7, 8, 9, 10, 15, 16, 17, 18, 22, 23, 24వ అంశాలు మాత్రమే అని ప్రత్యేకంగా చైర్మన్ చిర్లంచెర్ల ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. మెజార్టీగా ఉన్న వైసిపి కౌన్సిలర్లు అందరూ ఆమోదం తెలిపారు. మిగిలిన అంశాలను పక్కన పెట్టారు. వాటిని ఆమోదించడం లేదని తేల్చి చెప్పారు. దీనిపై టిడిపికి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య అభ్యంతరం తెలిపారు. అజెండాలోని అన్ని అంశాలను ఆమోదించాలని కోరారు. అందులో అన్నా క్యాంటీన్, తాగునీటి సరఫరా ట్యాంకర్ల బిల్లులు ఉన్నాయన్నారు. నాలి కొండయ్య అభ్యర్ధనను ముందుగా వైసిపికి చెందిన 24వ వార్డు కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు అడ్డుకున్నారు. మీరు మాకు సంబంధించిన కొన్ని పనులను అడ్డుకోలేదా.? అంటూ ప్రశ్నించారు. తమ పనులు ఆపినప్పుడు తెలీదా మీకు.? అని నిలదీశారు. ఐదో వార్డు కౌన్సిలర్ మంగమూరి శ్రీనివాసులు కూడా మండిపడ్డారు. మున్సిపాలిటీలో ఆప్కాస్‌లో కొనసాగుతున్న 30 మంది పారిశుధ్య కార్మికులను ఎందుకు విధుల్లోకి రానివ్వడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో ఏ ఒక్కరినీ తొలగించలేదన్నారు. మున్సిపాలిటీలో అదనంగా 50 మందికి పైగా కార్మికులు అవసరమన్నారు. దాని కోసం తాము మద్దతు తెలుపుతామన్నారు. కొత్తగా పోస్టులు మంజూరు చేసుకోవాలని, మీ వారినే నియమించుకోవాలని సూచించారు. టిడిపి కౌన్సిలర్ నాలి కొండయ్య మరోసారి ఆరోపణలకు దిగాడు. వైసిపి ప్రభుత్వంలో కూడా కార్మికులను తొలగించారని ఆరోపించారు. దీనిపై మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ ▶ 2లో

పరిహారం చెల్లించాకే పనులు

రెండో రోజూ బిపిసిఎల్ పైప్‌లైన్ పనులను అడ్డుకున్న రైతులు

▶ మెయిన్ 6లో

సమస్యలు వింటున్న కలెక్టర్ వెంకటమురళి

ఎస్సీ, ఎస్టీల గ్రామాలకు

స్మశాన భూములు ఏర్పాటుచేయాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎస్సీ, ఎస్టీల గ్రామాలకు స్మశాన భూములు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్‌ను అభ్యర్థించారు. 145 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మిగిలిన వాటిలో కొన్నిటిని పరిశీలన, మరి కొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మశాన భూములు కావాలంటూ ప్రజల నుంచి వస్తున్న అభ్యర్థనలపై జిల్లా కలెక్టర్ స్పందించారు. స్మశాన భూములు లేని ఎస్సీ, ఎస్టీలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రభుత్వ పోరంబోకు భూములను ▶ 2లో

పంచాయతీ కార్మికుడికి పెద్ద కష్టం

డెంగీ పంజా.!

(మొదటిపేజీ తరువాయి)

ఊరటనిచ్చే అంశం.

సమాచారమివ్వని ప్రైవేట్ హాస్పిటల్స్

ప్రైవేట్ హాస్పిటల్స్‌లో నమోదవుతున్న డెంగీ కేసులపై ఆయా హాస్పిటల్స్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖకు ఖచ్చితంగా సమాచారం ఇవ్వాలి. రోజుకి 5-10 డెంగ్యూ కేసులు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో నమోదవుతున్నా వారు సమాచారం ఇవ్వటం లేదు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు సైతం ప్రైవేట్ హాస్పిటల్స్ నుంచి వివరాలు సేకరించటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రైవేట్ హాస్పిటల్స్‌లో నమోదవుతున్న డెంగ్యూ కేసుల సమాచారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖకు చేరటం లేదు.

అంతంత మాత్రంగా ఫీవర్ సర్వే

జిల్లాలో విష జ్వరాలు ప్రబలుతూ ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఫీవర్‌సర్వే చేపట్టాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. పిహెచ్ పరిధిలోని ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది ఫీవర్ సర్వే చేపట్టాల్సి ఉంది. ఫీవర్ సర్వే జిల్లా వ్యాప్తంగా అంతంత మాత్రంగా సాగుతోంది.

డెంగీ నివారణకు పటిష్ట చర్యలు

డాక్టర్ డి.సురేష్‌కుమార్, డిఎంహెచ్ఒ

జిల్లాలో డెంగీ నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం. ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేపడుతున్నాం. దోమల నివారణకు ఫాగింగ్, యాంటి లార్వా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటిస్తూ నీరు నిల్వ తొట్లు, టైర్లు, కొబ్బరి బొండాలను తొలగిస్తున్నాం. డెంగీ కేసు నమోదైన ప్రాంతంలో సర్వే చేపడుతున్నాం.

స్మశాన భూములు ఏర్పాటుచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించాలని, అలాంటి భూములు లేని పక్షంలో వాగు పోరంబోకు భూములను అధికారులు చూపాలన్నారు. వాగు పోరంబోకు భూములను అధికారికంగా ఇవ్వడం కుదరని నేపథ్యంలో పరివాహక ప్రాంతం వద్ద భూమిని కేటాయించిన తదుపరి అడంగులలో నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్టీలకు రేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ఆధార్ కార్డు లేకుంటే వారికి జనన ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి వెనువెంటనే ఆధార్ కార్డులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడువు దాటిన అర్జీలు జిల్లాలో ఉండరాదని హెచ్చరించారు. మంగళవారం ఉదయం పింఛన్ నగదు పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

లివర్ వ్యాధితో నడవలేని పరిస్థితి

దీనావస్థలో కార్మికుడి కుటుంబం

దాతలు ఆదుకోవాలని వేడుకోలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుడికి పెద్ద కష్టమొచ్చింది. లివర్ సంబంధిత వ్యాధితో గత రెండు నెలలుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వ్యాధి పూర్తిగా నయం కావాలంటే పెద్ద ఆసుపత్రికి వెళ్ళాల్సి ఉండటంతో ఆర్థికంగా డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాడు. జరుగుమల్లి మండలం, కె.బిట్రగుంట గ్రామానికి చెందిన బాపట్ల మధు శింగరాయకొండలో పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ప్రతిరోజు సాయంత్రం వచ్చి లైట్లు వేసి ఉదయాన్నే వచ్చి లైట్లు ఆర్పుతూ ఉంటాడు. పెద్దాసుపత్రిలో చూపించుకోవడానికి డబ్బులు లేక ప్రస్తుతం సొంత గ్రామమైన జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట గ్రామంలో ఉంటున్నాడు. అయితే కొన్ని రోజులుగా వ్యాధి తీవ్రత ఎక్కువ కావడంతో కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రస్తుతం పంచాయితీలో కార్మికుడిగా ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న మధుకి ఆర్థికంగా అంతంత మాత్రమే కావడంతో దాతలు సహకరించి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. దాతలు ముందుకు రావాలని కోరుతున్నాడు. సాయం అందించాలనుకుంటే 8106611252 ఫోన్ నెంబర్‌కి గూగుల్ పే, ఫోన్‌పే ద్వారా సహాయం చేయాలని కోరారు.

నడవలేని స్థితిలో మధు

ప్రభుత్వం మాది.. కానీ అధికారం మాది.!

(మొదటిపేజీ తరువాయి)

కౌంటర్ ఇచ్చారు. తొలగించిన వారి పేరు ఒక్కటైనా చెప్పాలని కోరారు. ఇక్కడ అధికారంలో తామే ఉన్నామని, తమ కౌన్సిలర్లు ఏర్పాటు చేసిన ట్రాక్టర్లు తొలగించారని, ఒక్క ట్యాంకరు కూడా తమకు ఇవ్వలేదని చెప్పారు. కనీసం తమను ఏ పనిలోనూ సంప్రదించడం లేదన్నారు. ఇక్కడ అధికారులు కూడా తమ మాట వినకుండా చేశారన్నారు. ఇకపై అధికారులు కౌన్సిలర్లందరికీ ఒకే విధంగా సహకరించాలని, గౌరవించాలని కోరారు. లేనిపక్షంలో ఊరుకోబోమన్నారు. టిడిపి కౌన్సిలర్ కొండయ్య మాట్లాడుతూ ఇప్పుడు ప్రభుత్వం తమదన్నారు. దీనికి వైస్ చైర్మన్ ఇస్మాయిల్ ఘాటుగా స్పందించారు. మీ ప్రభుత్వం అయితే మీరు నిధులు తెచ్చుకుని పనులు చేసుకోండి... మున్సిపాలిటీలో ఇప్పటికీ అధికారం తమదేనని గుర్తుంచుకోవాలన్నారు. ఏదైనా పరస్పర సహకారంతో అభివృద్ధి చేసుకోవాలే కానీ.. కౌన్సిల్ అంతా తామే అయి నా.. తమకు తెలియకుండా మీ వరకు పనులు చేసుకుంటే తాము ఊరుకోబోమని హెచ్చరించారు. మున్సిపల్ సమావేశం జరుగుతున్న సమయంలో కమిషనర్ డివిఎస్ నారాయణకు వీడియో కాన్ఫరెన్స్ ఉండటంతో సమావేశంలో పూర్తి స్థాయిలో పాల్గొనలేదు. 27వ వార్డు కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్‌కుమార్ మాట్లాడుతూ అధికారులు లేకుండా తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలన్నారు. దోమలు అధికంగా ఉన్నా... ఫాగింగ్ చేయడం లేదని ఆరోపించారు. కీలకమైన అధికారులు సమావేశంలో లేకపోవడంతో 4వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ కూడా అసహనంతో మధ్యలో సమావేశం నుండి వెళ్లిపోయారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్-2 సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, సయ్యద్ అబిదా మయూర్ కాశిం, పఠాన్ అమీరుల్లా ఖాన్, కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ ఎస్.శ్రీనివాసన్, ఏఇ పి.ఆదినారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బత్తుల చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

2న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-మార్కాపురం

అక్టోబర్ 2వ తేదీన మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రావణి హాస్పటల్ అధినేత, మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ సోమవారం తెలిపారు. మార్కాపురంలోని కస్తూరి భాయ్ వీధిలో శ్రావణి హాస్పిటల్ నందు ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:357/2024

నడికట్టు సుజాత .... వాది

వర్సెస్

ముక్కు వెంకటసుబ్బారెడ్డి .... ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

ముక్కు వెంకటసుబ్బారెడ్డి, తండ్రి: పెద్ద మల్లయ్య, 40 సం॥, హిందూ, వ్యాపారం, నివాసం: గొట్టిపడియ గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది, దావా పరిహారం అనగా ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం పై కోర్టులో పై నెంబరున ప్రతివాది మీద దావా దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై ప్రతివాదికి పలుమార్లు దావా సమన్లు పంపగా అవి ప్రతివాదికి ముట్టని కారణం చేత ఈ దినపత్రిక సమను ద్వారా ప్రతివాదికి తెలియజేయునదిగా ఏమనగా తేదీ: 25-10-2024న ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 25-10-2024

మొగల్ అన్వర్‌బేగ్

అడ్వకేట్, మార్కాపురం.

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం: 791/2024

ఇన్

ఓ.ఎస్. నెం: 357/2024

నడికట్టు సుజాత ..... పిటీషనర్/వాది

వర్సెస్

ముక్కు వెంకటసుబ్బారెడ్డి ..... రెస్పాండెంట్/ప్రతివాది

టు,

రెస్పాండెంట్ చిరునామా

ముక్కు వెంకటసుబ్బారెడ్డి, తండ్రి: పెద్ద మల్లయ్య, 40 సం॥, హిందూ, వ్యాపారం, నివాసం: గొట్టిపడియ గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని పిటీషనర్, దావా పరిహారం అనగా ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం పై కోర్టులో పై నెంబరున రెస్పాండెంట్ మీద దావా/పిటీషన్ దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై రెస్పాండెంట్‌కు పలుమార్లు దావా సమన్లు పంపగా అవి రెస్పాండెంట్‌కు ముట్టని కారణం చేత ఈ దినపత్రిక సమను ద్వారా రెస్పాండెంట్‌కు తెలియజేయునదిగా ఏమనగా తేదీ: 25-10-2024న ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 25-10-2024

మొగల్ అన్వర్‌బేగ్

అడ్వకేట్, మార్కాపురం.

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:138/2024

యక్కలి హనుమంతరావు .... వాది

వర్సెస్

షేక్ మస్తాన్‌వలి ...... ప్రతివాది

టు,

షేక్ మస్తాన్‌వలి, తండ్రి: మాబు అలియాస్ మాబువలి, నివాసం: డోర్ నెం: 10-675, విజయ టాకీస్ రోడ్డు, మార్కాపురం టౌన్ అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను వాది, ప్రతివాదిపై ప్రామిసరీ నోటు బాకీల నిమిత్తం దాఖలు చేయగా, ఎన్ని పర్యాయములు సమన్లు జారీ చేసిననూ నీకు ముట్టని కారణం చేత కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేదీ: 18-10-2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ, మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందున కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 18-10-2024

ఇ.శారద

అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 361/2022

IN

O.S.No. 342/2020

సూరేకల్లు కోటీశ్వరయ్య .. పిటిషనరు / వాది

వర్సెస్

ఇల్లూరి చెంచి రెడ్డి చనిపోతే వారసులు

Lrs of Late 1st Defendant

ఇల్లూరి అంకమ్మ వగైరాలు

..రెస్పాండెంట్లు / Proposed D2 and D5

To,

రెస్పాండెంట్స్ చిరునామా

R3) యనుముల వరలక్ష్మి భర్త అంకిరెడ్డి తండ్రి లేట్ ఇల్లూరి చెంచిరెడ్డి, నివాసం : రామాపురం గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

R4) పుష్పలత భర్త వెంకటరెడ్డి, తండ్రి లేట్ ఇల్లూరి చెంచిరెడ్డి, నివాసం : వరలక్ష్మీపురం గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్ లోని పిటిషనరు / వాది, 1వ ప్రతివాది ఇల్లూరి చెంచి రెడ్డి చనిపోతే ఆయన వారసులను మిమ్ములను ప్రతివాదులుగా చేర్చుగోరుచూ వారసుల పిటిషన్ (L.R.Petition) దాఖలు చేసినందున, సదరు పిటిషన్ లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 03-10-2024 వ తేదీ వున్నది. వాయిదా రోజు ఉదయం 10.30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు ఉంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు

తేదీ : 30-09-2024

ఇట్లు

శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్,

శ్రీ బి.డి గిరి,

పిటిషనర్స్ / వాదివరం అడ్వకేట్స్,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

నోటీసు U/o 22 రూలు 9 CPC

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.A.No. 125/2024

E.P.No. 69/2014

O.S.No. 18/1996

గోనుగుంట గోపాలకృష్ణమూర్తి - DHR

వర్సెస్

1. **ఉప్పాల జ్వాలా నరశింహం** (డైడ్)
2. **షేక్.నజీర్ బాషా,** మరియు వగైరాలు - JDRs

To,

R13. **షేక్.ఇమ్రాన్, S/o నజీర్ బాషా,** కరీమ్ ధమ్ బిర్యానీ, Opp: జవహర్ హాస్పిటల్, చీమకుర్తి టౌన్, ప్రకాశం జిల్లా.

R14. **షేక్.రహంతున్నీస బేగమ్,** W/o **అబ్దుల్ రహీమ్,** బదుల్లావారి వీధి, 4వ వార్డు, కనిగిరి, ప్రకాశం జిల్లా.

పై నెంబరు DHR మీ మీద సదరు E.P. అమౌంట్ వసూలు నిమిత్తం మీ మీద పై నెంబరు E.P. ని దాఖలు చేసినందున సదరు పిటీషను పరిహారం కోసం మీ అభ్యంతరములు ఏమైన ఉన్నయెడల మీరు స్వయంగా గానీ, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా గానీ సదరు పిటీషను ప్రత్యుత్తరములు చెప్పగలందుకు గాను **తేది: 03-10-2024** కి వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టువారి యెదుట హాజరై మీ సంజాయిషీ వ్రాతమూలకంగా తెలుపుకొనవలసిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీయందు మీరు హాజరుకాని యెడల మీ పరోక్షమందు పై పిటీషన్ను తీర్మానించెదరు.

వాయిదా : 03-10-2024

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

టి. గోపాలకృష్ణమూర్తి

DHR తరపు న్యాయవాది

నోటీసు U/o 22 రూలు 4 CPC

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.A.No. 124/2024

E.P.No. 69/2014

O.S.No. 18/1996

గోనుగుంట గోపాలకృష్ణమూర్తి - DHR

వర్సెస్

1. **ఉప్పాల జ్వాలా నరశింహం** (డైడ్)
2. **షేక్.నజీర్ బాషా,** మరియు వగైరాలు - JDRs

To,

R13. **షేక్.ఇమ్రాన్, S/o నజీర్ బాషా,** కరీమ్ ధమ్ బిర్యానీ, Opp: జవహర్ హాస్పిటల్, చీమకుర్తి టౌన్, ప్రకాశం జిల్లా.

R14. **షేక్.రహంతున్నీస బేగమ్,** W/o **అబ్దుల్ రహీమ్,** బదుల్లావారి వీధి, 4వ వార్డు, కనిగిరి, ప్రకాశం జిల్లా.

పై నెంబరు DHR మీ మీద సదరు E.P. అమౌంట్ వసూలు నిమిత్తం మీ మీద పై నెంబరు E.P. ని దాఖలు చేసినందున సదరు పిటీషను పరిహారం కోసం మీ అభ్యంతరములు ఏమైన ఉన్నయెడల మీరు స్వయంగా గానీ, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా గానీ సదరు పిటీషను ప్రత్యుత్తరములు చెప్పగలందుకు గాను **తేది: 03-10-2024** కి వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టువారి యెదుట హాజరై మీ సంజాయిషీ వ్రాతమూలకంగా తెలుపుకొనవలసిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీయందు మీరు హాజరుకాని యెడల మీ పరోక్షమందు పై పిటీషన్ను తీర్మానించెదరు.

వాయిదా : 03-10-2024

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

టి. గోపాలకృష్ణమూర్తి

DHR తరపు న్యాయవాది

నోటీసు Sec.5 లిమిటేషను యాక్ట్

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.A.No. 123/2024

E.P.No. 69/2014

O.S.No. 18/1996

గోనుగుంట గోపాలకృష్ణమూర్తి - DHR

వర్సెస్

1. **ఉప్పాల జ్వాలా నరశింహం** (డైడ్)
2. **షేక్.నజీర్ బాషా,** మరియు వగైరాలు - JDRs

To,

R13. **షేక్.ఇమ్రాన్, S/o నజీర్ బాషా,** కరీమ్ ధమ్ బిర్యానీ, Opp: జవహర్ హాస్పిటల్, చీమకుర్తి టౌన్, ప్రకాశం జిల్లా.

R14. **షేక్.రహంతున్నీస బేగమ్,** W/o **అబ్దుల్ రహీమ్,** బదుల్లావారి వీధి, 4వ వార్డు, కనిగిరి, ప్రకాశం జిల్లా.

పై నెంబరు DHR మీ మీద సదరు E.P. అమౌంట్ వసూలు నిమిత్తం మీ మీద పై నెంబరు E.P. ని దాఖలు చేసినందున సదరు పిటీషను పరిహారం కోసం మీ అభ్యంతరములు ఏమైన ఉన్నయెడల మీరు స్వయంగా గానీ, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా గానీ సదరు పిటీషను ప్రత్యుత్తరములు చెప్పగలందుకు గాను **తేది: 03-10-2024** కి వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టువారి యెదుట హాజరై మీ సంజాయిషీ వ్రాతమూలకంగా తెలుపుకొనవలసిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీయందు మీరు హాజరుకాని యెడల మీ పరోక్షమందు పై పిటీషన్ను తీర్మానించెదరు.

వాయిదా : 03-10-2024

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

టి. గోపాలకృష్ణమూర్తి

DHR తరపు న్యాయవాది

దామచర్ల సత్యకు ఘన సన్మానం

ప్రజాశక్తి-టంగుటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య మండల పరిధిలోని కామేపల్లి శ్రీపోలేరమ్మ దేవస్థానాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ కార్య నిర్వహణాధికారి బైరాగి చౌదరి ఆధ్వర్యంలో అర్చక స్వాములు వేద మంత్రాలు, పూర్ణకుంభంతో సత్యకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరుగుమల్లి మండల నాయకులు సత్యకు పూల మాలలు, శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, కామేపల్లి మాజీ సర్పంచి ఏలూరి రాంబాబు, టిడిపి సీనియర్ నాయకులు పోటు శ్రీనివాస మురళి, టిడిపి ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య, టిడిపి నాయకులు కొమ్మాలపాటి కృష్ణ, రావి నాగేశ్వరరావు, కొమ్మాలపాటి మనోజ్, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మల్లెల హరిబాబు, రావూరి హనుమంతరావు, రావూరి కోటేశ్వరరావు, మల్లెల శ్రీను, చుండూరి తిరుపతయ్య పాల్గొన్నారు.

దామచర్ల సత్యను సన్మానిస్తున్న యోగా మిత్ర మండలి సభ్యులు

యోగా మిత్ర మండలి ఆధ్వర్యంలో ...

యోగా మిత్ర మండలి అధ్యక్షుడు శిద్దా సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మారిటైం కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్యను యోగ మిత్ర మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. సత్యకు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యోగా మిత్ర మండలి సభ్యులు డాకా అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వరాలయం సందర్శన

పొన్నలూరు : మండల పరిధిలోని చెన్నిపాడు పంచాయతీ పరిధిలోనున్న సంగమేశ్వర ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పొన్నలూరు మాజీ సర్పంచి మండవ పుల్లయ్య 16వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎ.సాంబ శివరావు , ఉపాధ్యక్షుడు టి. మహేంద్ర, మండవ మురళి, దాసరి కృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

అనుమానాస్పద స్థితిలో లారీ ఓనర్ మృతి

ప్రజాశక్తి-పామూరు

లారీ ఓనర్ మరియు డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన సోమవారం వెలుగు చూసింది. పామూరు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ కాలనీలో నివాసముంటున్న చిద్దావటం వెంకటేశ్వర్లు (43) గత రెండు సంవత్సరాల క్రితం లారీ కొనుగోలు చేశాడు. ఆయనే డ్రైవర్ లారీని నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వారం క్రితం ఇతర ప్రాంతానికి బాడుగకు వెళ్లి ఆదివారం రాత్రికి పామూరు వచ్చాడు. పట్టణంలోని 167 బి రహదారి వద్ద లారీని నిలుపుదల చేశారు. అయితే సోమవారం లారీ వద్ద మృతిచెంది ఉన్నాడు. ఉదయాన్నే వాకింగ్ కోసం వెళ్లి ప్రజలు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు వెంకటేశ్వర్లుకు భార్య, బిటెక్ చదువుతున్న కుమారుడు ఉన్నాడు. ఘటనా స్థలానికి సిఐ భీమా నాయక్, ఎస్ఐ అశోక్ కుమార్ పరిశీలించారు. మతుడి కాళ్లకు, గొంతుకు పురికొసతో కట్టి ఉంది. ఒంగోలు నుంచి వచ్చి క్లూస్ టీం ఘటన స్థలాన్ని పరిశీలించారు. వెంకటేశ్వర్లుది అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పామూరు ఎస్ఐ అశోక్‌బాబు తెలిపారు.

సుబ్బరామయ్యకు సత్య పరామర్శ

ప్రజాశక్తి-కొండపి

కొండపి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు నన్నూరి సుబ్బరామయ్య మాతృమూర్తి నన్నూరి రమణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య నన్నూరి సుబ్బరామయ్యను సోమవారం పరామర్శించారు. రమణమ్మ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, నాయకులు బూదవాటి సోమయ్య, నరసారెడ్డి, రమేష్, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, రావిపాటి వెంకటరావు, పెద్దోడు, రావిపాటి బాలకృష్ణ, మారెడ్డి సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

మేడా సుబ్బారావుకు ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నం గ్రామానికి చెందిన టిడిపి మండల నాయకుడు మేడా సుబ్బారావు(65) గుండెపోటుతో ఆదివారం మృతిచెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మేడా సుబ్బారావు మృతదేహాన్ని సోమవారం సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు ద్వారపాకుల శ్రీనివాసరావు ,గేనం సుబ్బారావు, మాజీ ఎంపిపి నాళం నరసమ్మ, గ్రామ నాయకులు సింగిరి శ్రీను, లక్ష్మణారెడ్డి, పులి శ్రీను తదితరులు పాల్గొన్నారు

15వ డివిజన్‌లో పర్యటిస్తున్న కమిషనర్

15వ డివిజన్‌లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు స్థానిక 15వ డివిజన్ రాంనగర్ ప్రాంతంలో సోమవారం పర్యటించారు. రాంనగర్ గ్రీన్‌బెల్ట్ ఏరియాలో ఎన్‌క్యాప్ నిధులతో నిర్మితమవుతున్న జిమ్, పార్కు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మిస్తున్న ప్రధాన కాలువ పనులను పరిశీలించారు. రిమ్స్ ఆసుపత్రి ఎదురుగా అంబులెన్స్‌లు నిలుపుదల చేయకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. రాంనగర్‌లో కాలువలు రోడ్లు శుభ్రంగా లేక పోవడం పట్ల ఆప్రాంత సచివాలయ శానిటేషన్ సెక్రటరీ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డివైడర్ మధ్యలో ఎండిపోయిన చెట్లను తొలగించాలని ఆదేశించారు. కమిషనర్ వెంట 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపల్లి గోపి తదితరులు ఉన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న తహశీల్దారు సుజన్ కుమార్

వివాదాస్పద స్థలం పరిశీలన

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని మల్లవరం వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న ఆర్యవైశ్య సత్రానికి వెళ్లే దారిని ఆక్రమించి గోడ కడుతున్నట్లు సత్రం ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గ్రీవెన్స్‌లో తహశీల్దారు సుజన్‌కుమార్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు.దారిని ఆక్రమించి గోడ కడుతున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా ఒంగోలులో నిర్వహించిన గ్రీవెన్స్‌లోనూ జేసీ గోపాలకృష్ణకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన జేసీ ఘటనా స్థలాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాలని మద్దిపాడు తహశీల్దారు సుజన్ కుమార్‌కు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్పందించిన తహశీల్దారు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. గోడ నిర్మాణ పనులను నిలుపుదల చేశారు. తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు అక్కడ ఎలాంటి కట్టడాలు చేపట్టరాదని తహశీల్దారు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజక్టు సిడిపిఒ మల్లేశ్వరి తెలిపారు. శింగరాయకొండలోని బైరాగి మాన్యం-1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం మాసోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ గత 30 రోజులుగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలకు ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలిపారు. అనంతరం చిరుధాన్యాల వంటల మొక్క ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బివిసి.రాజేశ్వరి, సూపర్‌వైజర్ ఎస్‌కె.రిజ్వానా, ఐటిసి ట్రైనర్ వెంకటలక్ష్మి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కొండపి : కొండపి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అన్ని గ్రామాలలో పోషహాకార మాసోత్సవాలు సోమ వారంతో ముగిసినట్లు సిడిపిఒ మాధవీలత తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో పోషకాహార మాసోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఏర్పాటు చేసిన పోషహాకార స్టాల్స్‌ను తహశీల్దారు మురళి పరిశీలించారు. అనంతరం తహశీల్దారు మురళి మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు తప్పని సరిగా పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ పౌష్టికాహారం, బాల్యవివాహాల నిర్మూలన, రక్తహీనత గురించి వివరించారు. రీ కార్యక్రమంలో ఎంఇఒ సురేఖ. అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీలు

టంగుటూరు : పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని టంగుటూరు సర్పంచి మద్దిరాల మమత తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మల్లీశ్వరి మాట్లాడుతూ గర్భిణులు , బాలింతలు తప్పని సరిగా పోషహాకారం తీసుకోవాలన్నారు. పోషకాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ మాతయ్య, సూపర్‌వైజర్ సైదాబి, అంగన్‌వాడీలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక సందర్శనలో 'పేస్' విద్యార్థులు

ప్రజాశక్తి-టంగుటూరు

పారిశ్రామిక సందర్శలో భాగంగా స్థానిక పేస్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఒంగోలులోని స్వాతి శ్రీ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ సోమవారం సందర్శించారు. మెకానికల్ విభాగం ప్రథమ, ద్వితీయ చదువుతున్న విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పివిసి రిజిడ్ పైపులు తయారీ గురించి ఇండస్ట్రీ ప్రొడక్షన్ అండ్ క్వాలిటీ ఇన్‌ఛార్జి అశోక్ విద్యార్థులలకు తెలిపారు. పైపుల తయారీకి కావాల్సిన రా మెటీరియల్, కెమికల్, దాని వినియోగం గురించి వివరించారు. ఈ సందర్భంగా పేస్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో చదువుతో పాటు విజ్ఞానాన్ని సాధించేందుకు ఇండస్ట్రీ సందర్శన ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ జి. కోటిరెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.కె. మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ వీరాంజనేయులు , డీన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కె. రూపా అక్కేష్ , కోఆర్డినేటర్ సతీష్ పాల్గొన్నారు.



పివిసి రిజడ్ పైపుల తయారీ ఫ్యాక్టరీని సందర్శిస్తున్న విద్యార్థులు

హైర్‌బస్ డ్రైవర్లకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె డిపో హైర్ బస్ డ్రైవర్‌పై తెనాలి వద్ద జరిగిన దాడిని నిరసిస్తూ డిపో ముందు ధర్నా నిర్వహించారు. హైర్‌బస్ డ్రైవర్లకు రక్షణ కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. గత శనివారం రేపల్లె నుండి విజయవాడ వెళుతున్న రేపల్లె డిపో ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్‌పై చింతలపూడి వద్ద మద్యం మత్తులో ఎటువంటి కారణం లేకుండానే గొడవ పెట్టుకుని ముగ్గురు యువకులు బస్సు లోపలికి ఎక్కి విచక్షణ రహితంగా దాడి చేసి చెయ్యి విరగ గొట్టారని నిరసించారు. దాడి నేపధ్యంలో రక్షణగా ఉండ కుండా చులకనగా మాట్లాడిన రేపల్లె ఆర్టిసి డిపో అధికారుల వైఖరిని నిరసిస్తూ భవిష్యత్తులో హైర్ బస్ డ్రైవర్లకు రక్షణ కల్పించాలని మదర్ థెరిస్సా హెయిర్ బస్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియుగా డిపో ముందు ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. డిపో ఇన్చార్జ్ డిఎంగా ఉన్న తెనాలి ఆర్టీసీ డిఎంతో ఫోన్లో మాట్లాడి సమస్య తెలియజేశారు. ఈ ధర్నా సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీ పరిధిలో ప్రజా రవాణాలో భాగంగా విధులు నిర్వహిస్తున్న హైర్ బస్ డ్రైవర్ సమ్మెట వెంకటగోపిపై మద్యం మత్తులో యువకులు దాడి చేయటం దుర్మార్గమని అన్నారు. దాడి చేసిన యువకులను శిక్షించాలని, దాడి జరిగిన చోట వాస్తవాలను పరిశీలించి భవిష్యత్తులో ఇలాంటి దాడి జరగకుండా అధికారులు స్పందించి దాడిని ఖండిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం నిర్లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా రవాణాలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్స్‌కు రక్షణ కల్పించడానికి ఆర్టీసీ అధికారులు లిఖితపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు ఇచ్చి రక్షణ కల్పించాలని అన్నారు. డిపో పరిధిలో హైర్ బసు డ్రైవర్లకు రక్షణ కల్పించకపోతే భవిష్యత్తులో విధులను బహిష్కరించి సమ్మెకు వెళ్తామని తెలిపారు. డిపో మదర్ థెరిస్సా హెర్ బస్ నాయకులు కె గోపి, ప్రసాద్, సుబ్బయ్య, భాను, రవీంద్ర, రవికుమార్, సిఐటియు నాయకులు జె ధర్మరాజు, కె ఆశీర్వాదం, కెవి లక్ష్మణరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్

చేనేత వృత్తి రక్షణకు నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత వృత్తి రక్షణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిల్లలమర్రి బాలకృష్ణ కోరారు. ఈనెల 3న స్థానిక రథం సెంటర్లోని చేనేత సహకార సంఘం సమీపంలో జరిగే జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని ఐలవరంలో మహాసభ సందర్భంగా సభ్యత్వ నమోదు చేపట్టారు. మహాసభల కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రస్తుతం చేనేత పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకుందని అన్నారు. చేనేతను పరిరక్షించేందుకు ఎంతమంది పాలకుల మారిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. స్వాతంత్ర్యోద్యమంలో చేనేత పరిశ్రమ కాపాడుకుంటూ ఉద్యమానికి ఎంతో ఊతమిచ్చిందని అన్నారు. అలాంటి చేనేత నేడు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటుందని అన్నారు. పార్లమెంటులో చేనేత సమస్యలు చెప్పుకునేందుకు, చర్చించేందుకు, పరిష్కరించేందుకు ఏర్పాటు చేసుకున్న జాతీయ హ్యాండ్లూమ్ బోర్డును బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. దీని కారణంగా చేనేత సమస్యలు చెప్పుకునే పరిస్థితులు లేక పరిశ్రమ సంక్షోభంలోకి చిక్కుకుందన్నారు. ఈ బోర్డును పునర్దరించాలని డిమాండ్ చేశారు. చేనే కార్మికుడు రూ.80 చెల్లిస్తే 59ఏళ్ల తర్వాత రూ.60వేల భీమా లభించే మహాత్మా గాంధీ బునకర యోజన పథకం బిజెపి రద్దు చేయటం హేయమైన చర్య అన్నారు. చేనేత కార్మికుల ఆరోగ్య భీమా పథకం బిజెపి రద్దు చేసిందని అన్నారు. చేనేత పరిశ్రమ దివాలా తీసే విధంగా నూలు, రంగులు, రసాయనాలపై 18శాతం జిఎస్‌టి విధించడంతో మరింత సంక్షోభానికి కారణమైనదని అన్నారు. వస్త్రాలపై 46శాతం సుంకం విధించడం చేనేత పరిశ్రమను దివాలా తీయటానికి కారణమైందన్నారు. వీటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత పరిరక్షణకై 11 రకాల రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. ఉల్లంఘించిన పవర్ లూం యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం అమలు చేసిన నేతన్న నేస్తం ఎత్తివేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తుందని, ఈ విధానం సరికాదని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నిటిని అమలు చేస్తూ నేతన్న నేస్తం కొనసాగించాలని కోరారు. చేనేత ఉపవృత్తుల కార్మికులు, షెడ్డు కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం సత్యనారాయణ, దీపాల సత్యనారాయణ, రామారావు, కోటేశ్వరరావు, పంచాయతీ సభ్యులు పంచమర్తి హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ

మృతుల కుటుంబాలకు మోపిదేవి పరామర్శ

ప్రజాశక్తి - రేపల్లె

పెనుమూడి, పులిగడ్డ వారధిపై ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సోమవారం పరామర్శించారు. ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా 8మంది గాయపడ్డారు. తీవ్రంగా గాయపడ్డ మరో మహిళ గుంటూరు ప్రభుత్వ వైద్యశాల్లో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించడంతో మృతుల సంఖ్య ముగ్గురికి చేరింది. మండలంలోని పెద్ద అరవపల్లికి చెందిన మాదాల గంగాధర్ కుటుంబం మచిలీపట్నం మంగినపూడి బీచ్ నుండి అశోక్ లేలాండ్ వాహనంలో వస్తుండగా చీరాల నుండి మచిలీపట్నం వెళుతున్న ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో ప్రమాదం సంభవించింది. మృతుల కుటుంబాలను, క్షతగాత్రుల కుటుంబాలను మోపిదేవి వెంకటరమణారావు పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు నిమిత్తం రూ.25వేల ఆర్థిక సాయం అందజేశారు.

పరామర్శిస్తున్న మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు

బాధ్యతలు చేపట్టిన వెలుగు ఎపిఎం

ప్రజాశక్తి - ఇంకొల్లు

వెలుగు కార్యాలయ ఎపిఎంగా బండ్ల అనురాధ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కొరిశపాడు మండలం నుంచి ఇంకొల్లుకు బదిలీపై వచ్చారు. ఆమె మాట్లాడుతూ వెలుగు సీసీలు, బుక్ కీపరులు అందరూ సమైక్యంగా డ్వాక్రా సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక సహాయం పొందిన మహిళల కుటుంబాలకి తోడు కావడంతో ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయని అన్నారు.

వెలుగు ఎపిఎం అనురాధ

సహాయం అందజేస్తున్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు

కళాశాల విద్యార్థులకు వితరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కృష్ణానది వరద ముంపుకు గురైన లంక గ్రామాల నుండి కళాశాల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగుల సహకారంతో 300 మంది విద్యార్థులకు డ్రెస్ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు సాయి ప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట రామయ్య, నాయకులు బివిఎల్‌కె ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి కృష్ణమోహన్, బొనిగల సుబ్బారావు ఎస్ఎఫ్ఐ నాయకులు పి మనోజ్ కుమార్, నితిన్, ఏసురాజు, యతేంద్ర పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

నేడు జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా గౌరవ అధ్యక్షులు ఇంకొల్లు రంగారావు తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన 8, 9, 10వ తరగతుల విద్యార్థులు ఒక టీంగా పాఠశాల తరఫున మండల స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. స్థానిక గుల్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి చెకుముకి సంబరాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి కుంచా వెంకట రామ మోహనరావు, ఉపాధ్యాయులు మరదాపు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ టూర్‌కు వెళుతున్న విద్యార్థులు

పేటేరు విద్యార్థుల పారిశ్రామిక యాత్ర

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని పేటేరు ఎస్బీఎం జడ్పీ ఉన్నత పాఠశాల ఒకేషనల్ విద్యార్థినీ, విద్యార్థులను సమగ్ర శిక్ష అభియాన్ ఆదేశాల మేరకు 9, 10 తరగతుల విద్యార్థులను పారిశ్రామిక అవగాహనకు తీసుకెళ్లారు. పేటేరు సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ పి ప్రశాంత్ కుమార్, ఆధార్ కార్డు అప్డేట్, డేట్ ఆఫ్ బర్త్ అప్ డేట్, ఇన్కమ్ క్యాస్ట్ అప్లై చేసుకునే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఇండస్ట్రియల్ విజిట్ చేసిన విద్యార్థులను హెచ్ఎం చెరుకూరి బాబూజీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఎప్పటి కప్పుడు అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యంలో విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో, వాస్తవ ప్రపంచ బహిర్గతం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో తమ విద్యార్థులు నూతన ఆవిష్కరణల్లో ముందుం టారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ దాసరి పుష్పకుమారి, ఒకేషనల్ ట్రైనర్స్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటి ఇన్స్ట్రక్టర్స్ రోషిణి, పావని పాల్గొన్నారు.

తహశీల్దారు ప్రమీలరాణి బదిలీ

ప్రజాశక్తి - ఇంకొల్లు

తహశీల్దారు ప్రమీలరాణి బదిలీపై నెల్లూరు జిల్లా జలదంకి మండలానికి వెళ్ళనున్నారు. ఎన్నికల సమయంలో ఇంకొల్లు వచ్చిన ఆమె గత కొన్ని రోజులుగా ఇంకొల్లుతోపాటు చిన్నగంజాం తహశీల్దారుగా అదనపు బాధ్యతలు నిర్వహించారు.

ప్రమీలరాణి

సభలో మాట్లాడుతున్న వి కృష్ణయ్య

సీతారాం ఏచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి - ఇంకొల్లు

ప్రపంచంలోని 140 దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీలతో సత్సంబంధాలు కలిగిన అరుణ పతాక, ఆదర్శ విశ్వ నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం రాష్ట్ర నాయకులు వలేటి కృష్ణయ్య అన్నారు. మండలంలోని గంగవరం మంచాల వెంకటరామయ్య, రంగమ్మ కళ్యాణ మండపంలో సిపిఎం జాతీయ కార్యదర్శి ఏచూరి సీతారాం సంతాప సభను సోమవారం నిర్వహించారు. సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ దేశంలో అన్ని పార్టీలను కలుపు కొని ఇండియా కూటమిని ఏర్పాటు చేయటంలో క్రియా శీలక పాత్ర సీతారాం ఏచూరి పోషించారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సీట్లు పరిమితం కావటానికి సీతారాం ఏచూరి రాజకీయ చతురత కృషి కారణం అన్నారు. జెవివి జిల్లా నాయకులు పుల్లారావు మాట్లాడుతూ ప్రస్తుతం దేశమంతా గుజరాత్ చేతిలోనే ఉందని అన్నారు. ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా గుజరాత్‌కు చెందిన నేతలు కాగా సంపన్నులుగా ఉన్న ఆదాని, అంబానీలు గుజరాతీలేనని అన్నారు. వారిని సంపన్నులను చేయటానికి మోడీ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. సభలో సిపిఎం నాయకులు కందిమల్ల రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రానికి, రాజధానికి అవసరమైన నిధులు కూటమి ప్రభుత్వంకు బీజేపీ సహాయం చేయటం లేదని అన్నారు. విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు కరి కమలేశ్వరరావు, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, కరి శ్రీనివాసరావు, కరి బాలచంద్ర, కలవకూరి హనుమంత రావు, సిఐటియు కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, బి విజయ, సుజాత పాల్గొన్నారు.

5న జాబ్ మేళా

ప్రజాశక్తి - చీరాల

ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం, సీడాప్ ఆధ్వర్యంలో ఈ నెల 5న వైవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నైపుణ్య అభివృద్ధి జిల్లా అధికారి ప్రణయ్ పిన్నెటి సోమవారం తెలిపారు. జాబ్ మేళాకు ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్స్, అపోలో ఫార్మా, టాటా క్యాపిటల్ కంపెనీలు హాజరవుతాయని తెలిపారు. 50కిపైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్హతను బట్టి రూ.10వేల నుండి రూ.20వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బిటెక్, డిప్లొమా, బిఎస్సి (కెమిస్ట్రీ), ఎంఎస్సి (కెమిస్ట్రీ), ఎంబిఎ, పిజి విభాగాలకు చెందిన 18నుండి 35ఏళ్ల వయసు గల నిరుద్యోగ, యువతీ యువకులు తమ బయోడేటా, రెస్యూమ్, సర్టిఫికేట్స్ జిరాక్స్ నేరుగా హాజరుకావాలని సూచించారు. వివ రాలకు 99888 53335 నంబర్లో సంప్రదించాలని కోరారు.

ప్రజాశక్తి 5
మంగళవారం 1 అక్టోబర్ 2024

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా తెలిపారు అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ ఆర్. గోపాలకృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, లోకేశ్వర రావు, కుమార్, సునీల్ కుమార్‌తో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి క్షేత్రస్థాయిలో అర్జీదారులు ఎదుర్కొంటున్న అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా లోని సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో అర్జీదారులు వస్తారన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోను బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా అర్జీల పరిష్కార తీరు ఉండాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్, రీ ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కార తీరు ఉండాలన్నారు. రెవెన్యూ, పోలీసు శాఖలకు సంబంధించి ఎక్కువ సంఖ్యలో అర్జీలు వస్తుంటాయని, ఆ శాఖల అధికారులు వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా 227 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ టి. వసుంధర, ఐసిడిఎస్ పీడీ కె. మాధురి, జడ్‌పి సిఇఒ బి. చిరంజీవి, డిపిఒ ఉషారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, సిపిఒ డి.వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ డి.సురేష్ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బేబి రాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ - కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలోకలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులు , కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ కొత్త ఆర్థిక విధానాలు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి. కొండారెడ్డి

ప్రవేశపెట్టిన తర్వాత ప్రభుత్వ, ప్రైవేట్ శాఖలలో ఉద్యోగులు, కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జీతాలు ఇవ్వాలని , రెగ్యులర్ చేయాలని, ప్రతినెల వేతనాలు సక్రమంగా చెల్లించాలన్నారు. కార్మికులకు ప్రతి నెల ఏడో తేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాఅధ్యక్ష , కార్యదర్శులు కాలం సుబ్బారావు, ఎం.రమేష్, నాయకులు తంగిరాల మహేష్, ఎం.సురేష్, కె.రాజు , పి.ఆంజనేయులు, ఇశ్రాయేలు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, సామ్రాజ్యం, కుమారి, కల్పన, బి.వి.రావు తదితరులు పాల్గొన్నారు.

2న మాగుంట పర్యటన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 2న ప లు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. 2వ తేదీ ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 9.30 గంటలకు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. 10 గంటలకు ఒంగోలులో కార్పొరేషన్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా కార్పొరేషన్ సిబ్బంది నిర్వహించే 'స్వచ్ఛత భారత్ దివస్' కార్యక్రమానికి హాజరవుతారు. 11 గంటలకు గాంధీ జయంతి సందర్భంగా మద్రిపూడి గ్రామంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ నిర్వహించే ప్రత్యేక గ్రామ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30 గంటలకు ఒంగోలులోని తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

ఆంజనేయులుకు నివాళి

ప్రజాశక్తి-పొన్నలూరు : మండల పరిధిలోని పైరెడ్డిపాలెం గ్రామ మాజీ సర్పంచి దుద్దగుంట్ల మల్లికార్జున రెడ్డి సోదరుడు దుద్దుగుంట ఆంజనేయులు గుండెపోటుతో ఆదివారం మృతిచెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆంజనేయులు మృతదేహాన్ని సోమవారం సందర్శించారు. పూల మాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వైసిపి మండల అధ్యక్షుడు పి బాలకోటిరెడ్డి, జడ్‌పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మర్లపాడు విద్యార్థులు

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఒంగోలు ఎంబిఎం డిగ్రీ కళాశాలలో ఆవరణలో ఈనెల 28న నిర్వహించిన అండర్- 19 బాల బాలికల సాఫ్ట్‌బాల్ జిల్లా సెలక్షన్స్‌లో ఎ.అక్షయకుమార్, కె. యాదగిరి లక్ష్మీనరసింహ, ఎ. ప్రణయ్, ఆర్. విక్రాంత్, బాలికల విభాగంలో ఎస్.కె. సాధియా ప్రతి చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు అక్టోబరు 2 నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసరాజు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసరాజు, వ్యాయమ ఉపాధ్యాయురాలు పి. కౌసల్య, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇంటి పన్నులు వేయాలని ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

స్థానిక 50వ డివిజన్ జయప్రకాష్ కాలనీ ఎక్స్‌టెన్షన్‌లో ఇళ్లకు ఇంటిపన్నులు వేయాలని, తాగునీటి కులాయి కనెక్షన్లు ఇవ్వాలని కోరుతూ సిపిఎం జయప్రకాష్‌కాలనీ శాఖ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి జి. రమేష్ మాట్లాడుతూ జయప్రకాష్ కాలనీ ఎక్స్‌టెన్షన్‌లో 15 సంవత్సరాల కిందట ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. 10 ఏళ్ల కిందట మంచినీటి పైప్‌లైన్లు వేశారన్నారు. అక్కడ ఇళ్లకు పన్నులు లేని కారణంగా తాగునీటి కులాయి కనెక్షన్లు ఇవ్వడం లేదన్నారు. గత ప్రభుత్వం కులాయి కనెక్షన్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం కాలనీలో అన్నీ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇంటిపన్నులు వేసి రూ.200కు తాగునీటి కులాయిలు ఇవ్వాలన్నారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్ కె. వెంకటేశ్వరరావును కలిసి వినతిపత్రం

మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి జి. రమేష్

అందజేశారు. ఇంటిపన్నులు వేసి, కులాయి కనెక్షన్లు ఇస్తామని కమిషనర్ ఈ సందర్భంగా కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్.డి.హుస్సేన్, కాలనీ కమిటీ నాయకులు డి.సుబ్బమ్మ, చిట్టిబాబు, యోహను, ఎం.కమలమ్మ, కోటమ్మ, చంద్రమ్మ, కె.సలోమి తదితరులు పాల్గొన్నారు.

5న సత్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు ఛైర్మన్‌గా నియమితులయ్యారు. కొండపి నియోజకవర్గ పరిధిలోని టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం చెందిన దామచర్ల సత్యనారాయణ (సత్య) ఈనెల 5న మంగళగిరిలోని మారిటైం బోర్డు కార్యాలయం బాధ్యతలు స్వీకరించనున్నారు. దామచర్ల సత్యకు కొండపి నియోజకవర్గంలో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యువ నాయకుడిగా మంచి సంబంధాలు ఉన్నాయి. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జిగా దామచర్ల సత్య బాధ్యతల తీసుకొని టిడిపి విజయం కోసం పనిచేశారు. కీర్తిశేషులు మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు మనుమడిగా, టిడిపి సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు కుమారుడిగా సత్య తెలుగుదేశం పార్టీలో మంచి పట్టు సాధించారు. దీన్ని గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దామచర్ల సత్యను మారిటైం బోర్డు ఛైర్మన్‌గా నియమించారు. అందులో భాగంగా మంగళగిరిలోని ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల దగ్గర ఉన్న మారిటైం బోర్డు కార్యాలయంలో సత్య ఈనెల 5న బాధ్యతలు స్వీకరించనున్నారు. దీనికి సంబంధించి జిల్లాలోని తెలుగు తమ్ముళ్లు మంగళగిరిలో ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సత్య బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ప్రకాశం, బాపట్ల జిల్లాల నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులు హాజరు కానున్నారు.

కొత్తపట్నం ఎంపిడిఒగా శ్రీకృష్ణ

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం ఎంపిడిఒగా పారా శ్రీకృష్ణ సోమవారం బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయాల సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎపిఎం, ఎపిఒ, పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఒను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ మండలపరిధిలోని గ్రామాల్లో సమస్యలను పరిష్కరించి మండలాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఏమైనా సమస్యలు వస్తే నేరుగా తనను సంప్రదిస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఎక్సైజ్ సిఐగా సుకన్య

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి ఎక్సైజ్ సిఐగా ఎం.సుకన్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె పొన్నలూరులో పనిచేస్తూ బదిలీపై ఇక్కడి వచ్చారు. సుకన్య గతంలోనూ చీమకుర్తి సిఐగా పనిచేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చీమకుర్తి ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సుకన్యను ఎక్సైజ్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

పొన్నలూరు ఎంపిడిఒగా సుజాత

ప్రజాశక్తి- పొన్నలూరు

పొన్నలూరు ఎంపిడిఒ పి. సుజాత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వస్తే నేరుగా తనను సంప్రదించి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఒ సుజాత కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

బాలామృతంతో చిన్నారులకు ఆరోగ్యం

కొల్లూరు పోషకాహార కార్యక్రమంలో ఎంఎల్ఏ ఆనందబాబు

ప్రజాశక్తి - కొల్లూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడి పౌష్టికాహార మహెూత్సవాల ముగింపులో శాసన సభ్యుల నక్క ఆనందబాబు హాజరై మహిళలతో మాట్లాడారు. సభకు అమృతులూరు సిడిపిఓ విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. పిల్లలకు రెండేళ్లు వచ్చే వరకు పోషక ఆహారం ఇవ్వకపోతే ఏం జరుగుతుందో చిన్నపిల్లల తల్లులకు వివరించే బాధ్యత మీ మీద ఉందన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా చిన్నపిల్లలకు ఏ వయసులో ఏమిస్తే వారి ఎదుగుదల బాగుంటుందో ప్రాజెక్టు ఉద్దేశమని అన్నారు. పోషక ఆహారం సరిగా అందించకపోతే పిల్లలు అభివృద్ధి దెబ్బతింటుందని అన్నారు. వీటిని గురించి ప్రతి ఒక్కరిని చైతన్య పర్చాలని కోరారు. గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు పోషక ఆహారం అందించే విధంగా పనిచేయాలని అన్నారు. తదనంతరం పిల్లల అన్నప్రాసన, సామూహిక శ్రీమంతలో పాల్గొని చిన్నారులు, గర్భిణీ స్త్రీను ఆశీర్వదించారు. కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాజుకుమారి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పంగులూరు : అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నపిల్లలకు ఇచ్చే బాలా మృతం ఎంతో విలువైందని, దాన్ని వృధా చేయకుండా పిల్లలకు పూర్తిగా తినిపించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎ జయప్రద అన్నారు. స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు, పిల్లలు తీసుకో వలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రభుత్వం గర్భవతులు, బాలింతల కోసం కోడిగుడ్లు, పాలు మొదలైన పౌష్టికా హారం సరఫరా చేస్తుందని అన్నారు. వాటిని జాగ్రత్తగా ఉపయోగించుకుని మంచి ఆరోగ్యాన్ని పొందాలని చెప్పారు. ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువ గా వాడటం వలన గర్భవతులు, బాలింతలు మంచి ఆరో గ్యాన్ని పొందుతారని చెప్పారు. ఆరోగ్యం బాగుంటే ఆరోగ్య వంతమైన పిల్లలు పుడతారని అన్నారు. వారిని కూడా ఆరో గ్యవంతులుగా తయారు చేయాల్సిన బాధ్యత తల్లులపై ఉందని చెప్పారు. బాలామృతం తినటం ద్వారా పిల్లలు ఆరోగ్యం బాగుపడుతుందని చెప్పారు. మంచి జీర్ణ క్రియ ఏర్పడుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ అంగన్‌వాడీ సెంటర్‌ను ఉపయోగించుకొని ఆరోగ్యం కాపాడుకోవ డంతో పాటు, పిల్లలకు మంచి చదువులు అందించాలని కోరారు. తొలుత న్యూట్రిషన్ ఫుడ్ స్టాల్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త పాలపర్తి రజిని, ఆయా ఎస్‌కె జాన్ బి, సెక్టర్ లోని అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

సంతమాగులూరు : గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా ఆరోగ్య తనిఖీలు చేయించుకుంటూ మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవడం ద్వారా రక్తహీనతకు గురికాకుండా మంచి బిడ్డకు జన్మనిస్తారని ఐసిడిఎస్ సిడిపిఓ డి సుధ తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు పౌష్టికాహార మాసోత్సవాల ముగింపు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 1నుండి 30వరకు అంగనవాడి సెంటర్లలో 0 – 6 సంవత్సరాల్లోపు పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం గురించి అవగాహన పెంపొందేలా, పోషణలో లోపాలను సవరించడానికి గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు, న్యూట్రియేషన్ స్టాల్స్ నిర్వహణ, చిరుధాన్యాల వంటల ప్రదర్శన, పోషకాహారం లోపం గల పిల్లలను గుర్తించి చర్యలు తీసుకోవడం వంటివి చేసినట్లు తెలిపారు. ఇనుము అధికంగా ఉండే ఆహారమైన వేరుశెనగ చిక్కిలు, బెల్లం, ఖర్జూరాలు, పండ్లు, ఆకు కూరలు వంటివి తీసుకుంటూ ఐఎఫ్ఎ మాత్రలు తీసుకోవాలని సూచించారు. పోషకాహార ప్రదర్శనలో వివిధ రకాల చిరుధాన్యాలతో చేసిన వంటలు ప్రదర్శన, పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన టీచింగ్ మెటీరియల్ ప్రదర్శించారు. ఐసిడిఎస్ కార్యాలయం ముందు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ వై ఎలమంద, ఎంఈఓ వి కోటేశ్వరరావు, దినేష్ కుమార్, డాక్టర్ సాహిత్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, సంతమాగులూరు, బల్లికురవ మండలాల అంగన్‌వాడి కార్యకర్తలుపాల్గొన్నారు.

సంతమాగులూరులో పోషణ ఆహార, చిరుధాన్యాల ప్రదర్శన

పంగులూరులో పౌష్టికాహార మాసోత్సవాల ముగింపు

మహిళలపై వేధింపుల నివారణ కమిటీలో గుమ్మడి సుశీల

ప్రజాశక్తి - వేటపాలెం

గుమ్మడి సుశీల

ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలపై జరుగు వేధింపుల నివారణకు కమిటీలు ఏర్పాటు చేశారు. మండలంలోని పందిళ్ల పల్లికి చెందిన శాంతినికేతనం మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి సుశీల మహిళా కమిటీలో సభ్యులుగా నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ దాదాపుగా 30ఏళ్ల నుండి మహిళల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న సుశీలను, ఎన్జీఒ సంస్థ శాంతినికేతన్ మహిళా మండలిని గుర్తించి ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అంతర్గత మహిళా సమస్యల పరిష్కారంకు కృషి చేసే దానికి ఆమెకు అవకాశం రావడం సంతోషించదగ్గ విషయమని కొనియాడారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి శ్రీధర్, ఐక్య దేవాంగ కమిటీ గౌరవాధ్యక్షులు బాబు, మాజీ రోటరీ అధ్యక్షులు మోహనరావు, మాజీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నున్నా శివప్రసాద్ ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట మురళీకి ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ మహ్మద్ ఆఖీబ్ జావిద్

ఉపాధి హామీ పనుల ప్రణాళిక రూపొందించాలి

ప్రజాశక్తి -యద్దనపూడి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నందు ఎన్ఆర్ఇజిఎస్ క్షేత్ర సహాయకుల సమావేశం ఎపిఒ రమేష్ బాబు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఎంపిడిఒ మహ్మద్ అఖీబ్ జావీద్ మాట్లాడుతూ అక్టోబర్ 2 నుండి ఉపాధి హామీ పథకంకు 24 – 25 సంవత్సరంకు ప్రాణాళికలు రూపోందించనున్నట్లు తెలిపారు. ప్రణాళికలు ఏవిధంగా రూపొందించాలనేదానిపై క్షేత్ర సహాయకులు, పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దోమతెరలు అందజేస్తున్న సురేష్

వలివేరు గ్రామస్తుల వితరణ

ప్రజాశక్తి - వేమూరు

గతనెల్లో కృష్ణా నదికి వచ్చిన వరదలకు సర్వం కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబాలకు చుండూరు మండలం వలివేరు గ్రామస్తుల సహకారంతో ఏడు కుటుంబాలు, కొల్లూరు కరకట్ట దిగువనున్న 3 కుటుంబాలు, చిలుమూరు లంకలోని 4 కుటుంబాలకు దోమల తెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికుడు తోడేటి నాని బాబు మాట్లాడుతూ వరదలకు సర్వం కోల్పోయి నిరాశ్రయులైన పేదలకు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. మానవతా దృక్పథంతో బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన వలివేరు గ్రామస్తులను అభినందించారు. కార్యక్రమాలలో గ్రామస్థుడు తోడేటి సురేష్ పాల్గొన్నారు.

సాగునీరు అందించాలని ధర్నా

ప్రజాశక్తి - చీరాల

ఇరిగేషన్ అధికారులు చిట్టి వాద రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పంట పొలాలకు నీరు సక్రమంగా విడుదల చేయడం లేదని చిట్టి వాటర్ రైతులు ఆరోపించారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట చీరాల, పేరాల చిట్టి వాద మాగాణి భూమి రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. తమ పొలాలకు ఇరిగేషన్ అధికారులు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిట్టి వాదలో 3వేల ఎకరాల మాగాణి భూములు ఉన్నాయని తెలిపారు. అయితే కాలువలు పూడిక తీయకపోవడంతో మరమ్మత్తులకు గురైందని అన్నారు. ఇరిగేషన్ అధికారులు కాలువలను పూర్తిస్థాయిలో పరిశీలించి బలహీనంగా ఉన్నచోట్ల కట్టలు గండి పడకుండా మరమ్మత్తులు చేసి సాగునీరు అందించాలని కోరారు. ఎగరాకు పదివేలపైగా పెట్టుబడి పెట్టి పంటకు సిద్ధం చేసుకుంటే ప్రస్తుతం ఇరిగేషన్ అధికారులు కాలువలు గండి పడ్డాయని నీరు అందించలేమని చెబుతున్నారని వాపోయారు. అధికారులు కాలువలను సక్రమంగా పట్టించుకోకపోవడంతో తమకు నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఇరిగేషన్ అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. తక్షణమే సాగునీరు సక్రమంగా అందించి పంటలు కాపాడాలని ఆర్డీఒ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.

ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న చిట్టి వాద రైతులు

చీరాలలో పోలీసుల కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి - చీరాల

గంజాయి, నాటుసారా ఇతర అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చెయ్యడమే లక్ష్యంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించినట్లు ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి పి జగదీష్ నాయక్ సారథ్యంలో రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్ నగర్లో 130 మంది పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. నాటుసారా తయారీకి సిద్ధంగా చేసి భూమిలో పాతిపెట్టి ఉంచిన 2వేల లీటర్ల బెల్లపు ఊటను వెలికితీసి ధ్వంసం చేశారు. 30 లీటర్ల నాటుసారాను సీజ్ చేసి అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, నాటుసారా, ఇతర అసాంఘిక కార్యకలాపాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అందులో భాగంగా అనుమానిత ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో రామ్ నగర్ పరిసర ప్రాంతాల్లో నేరాలకు పాల్పడుతున్న కొంతమంది వ్యక్తులు నివాసం ఉండడంతో పాటు నాటుసారా తయారీ, గంజాయి క్రయ, విక్రయాలకు పాల్పడుతూ పలు కేసుల్లో పట్టుబడినారని అన్నారు. అందువలన రామ్ నగర్ పరిసర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గంజాయి, నాటుసారా క్రయ విక్రయాలకు పాల్పడిన, కలిగి వున్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పి ఎస్ చంద్రమోహన్, చీరాల, ఇంకొల్లు సీఐలు శ్రీనివాసరావు, నాగభూషణం, శేషగిరి రావు, రమణయ్య, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎస్ఐలు, 120 మంది సివిల్, ఎఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్డెన్ సెర్చ్ లో నాటు సారా సామాగ్రి స్వాధీనం

శివరామకృష్ణను సన్మానిస్తున్న ఎంఈఓ దేవరాజ్

అంకితభావంతో పనిచేస్తే ప్రత్యేక గుర్తింపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎంఈఓ నీలం దేవరాజ్ అన్నారు. మండలంలోని వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కూచిమంచి శివరామకృష్ణ సోమవారం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల్లో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సభకు హెచ్ఎం కర్ర అరుణ్ కుమారి అధ్యక్షత వహించారు. శివరామకృష్ణను పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఉపాధ్యాయుడు కొల్ల వెంకటేశ్వరరావు సౌజన్యంతో విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడే రూ. 8వేల విలువైన 50ప్లేట్లు, గ్లాసులు బహుకరించారు. ఇటీవల వరద బాధితులైన సమీప లంక గ్రామాల బాల, బాలికలు 26మందికి స్థానిక వాసవి క్లబ్ సౌజన్యంతో స్కూల్ డ్రెస్సులు అందజేశారు. శివరామకృష్ణ సేవలను ఎంఇఒ ప్రశంసించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా పనిచేశారని అన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దారని చెబుతున్నారు. కార్యక్రమంలో పెద్దవరం, చావలి జెడ్‌పి ఉన్నత పాఠశాలల హెచ్ఎం ఎం శ్రీనివాసరావు, కె బద్రి నారాయణ, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వేల్పూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కలిసి పనిచేద్దాం

మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చీరాల

పట్టణ అభివృద్ధికి అధికారులు, కౌన్సిల్ సభ్యులు సమన్వయంతో కుటుంబ సభ్యుల్లాగా కలసి పని చేద్దామని చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశం అజెండాలోని 9 అంశాలను ఆమోదం తెలపగా సప్లమెంటరీ అజెండాలోని మూడు అంశాల్లో ఒకటి వాయిదా వేశారు. మొత్తంగా 11 అంశాలు తీర్మానం చేశారు. సభ్యులు తమ వార్డుల్లోని సమస్యలను చైర్మన్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మురుగు కాలువలో తీసిన సిల్టును కాంట్రాక్టర్లు రోడ్డుపైనే వదిలేస్తున్నారని అన్నారు. వాటిని మునిసిపల్ జెసిబితో తొలగించే ప్రక్రియ చేపట్టాలని కోరారు. ప్రభుత్వ స్థలాలు మినహా ప్రైవేటు స్థలాల్లో కూడా చిల్లచెట్లు అధికంగా పెరిగి పాములు వస్తున్నాయని అన్నారు. ఆయా ప్రాంత ప్రజలు తమ దృష్టికి తీసుకు వస్తున్నారని అన్నారు. వీటిపై సానిటరీ అధికారులు ద్రుష్టి సారించి ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి శుభ్రం చేయాలని, అందుకైన ఖర్చులను స్థల యజమానుల నుండి వసూలు చేయాలని సూచించారు. అజెండాలో పనులు పొందుపరిచే సమయంలో వార్డు పేర్లు కూడా ప్రకటించాలని కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు కోరారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా చీకటి త్వరగా పడుతున్నందున వీధి దీపాలను నిర్ణయించిన సమయం కన్నా అరగంట ముందుగా వేయాలని కౌన్సిలర్ కె వెంకట్రావు కోరారు. ఎపిసిపిడీసీఎల్ కాంట్రాక్టర్లు పోల్స్ మార్చే సమయంలో మున్సిపాలిటీ ఎల్ఈడీ లైట్లు సెట్స్ కుడా తీసుకుని వెళుతున్నారని, అలాంటివి పునరావత్తులు కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అన్నా క్యాంటీన్‌కు గతంలో సాధారణ నిధులు కింద రూ.8లక్షలు మంజూరు చేశారని, అయితే ప్రస్తుతం మరో రూ.2లక్షలు వైఫై, సిసి కెమెరాల కోసం అజెండాలో ప్రతిపాదించారని కౌన్సిలర్ ప్రభాకరరావు ప్రశ్నించగా సిడిఎంఎ ఉత్తర్వుల ప్రకారం అన్నా క్యాంటీన్ ఆధునీకరణకు ఆమోదం తెలపాలని వివరణ ఇవ్వడంతో ఆమోదించారు. దండుబాట ప్రాంతంలో పాములు ఎక్కువగా సంచరిస్తున్నాయని, ఆ ప్రాంతంలో అదనంగా విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేసి ట్యూబ్లైట్లను ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ పాపిశెట్టి సురేష్ కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మునిసిపాలిటీలో సమస్యలపై కౌన్సిల్ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు అధికారులు పరిశీలించి కౌన్సిలర్ల సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. నూతనంగా బదిలీ అయిన అధికారులు అందరూ మున్సిపల్ అభివృద్ధికి సహకరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం జరిగిన జీరో అవర్లో పలు అంశాలపై చర్చించారు.

కౌన్సిల్లో మాట్లాడుతున్న చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

గ్రాడ్యుయేట్ ఓట్లకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - వేమూరు

తహశీల్దారు సుశీల

కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినందున అక్టోబర్ 1 నుండి నవంబర్ 6వరకు ఆన్లైన్ ద్వారా ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవొచ్చని తహశీల్దారు సుశీల తెలి పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్లైన్లో గాని, స్వయంగా గాని దరఖాస్తులు ఫారం18 పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. సెప్టెంబర్ 30న ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసుకొన్న ప్రతి ఒక్కరూ అర్హులు అన్నారు. ఇంటర్, డిప్లొమా పూర్తి చేసిన వారు అర్హులని ఫామ్ -18 తో పాటు ఆధార్ కార్డ్, డిగ్రీ సర్టిఫికెట్ మీద దృవీకరించి, ఎపిక్ కార్డుతో జత పరిచి తహశీల్దారు కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. నవంబర్ 20 తొలగింపుల జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ 23న క్లెయిమ్స్ మీద అభ్యతరాలు తిసుకోనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 30న తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం నాగేశ్వరరావు

ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - అద్దంకి

నియోజకవర్గ స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ నందు మైలవరం జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్, గేమ్స్ లో ప్రతిభ చాటారు. 800 మీటర్ల బాలికల అండర్ 17 పరుగులో నూనె జ్యోతి ప్రథమ స్థానం, బాలురు అండర్ 14 లాంగ్ జంప్ నందు కె గౌతమ్ ద్వితీయస్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. .బాలికల 17 కబడ్డీలో గద్దల మాధురి, ఖో ఖో అండర్ 14లో అంకం పూజ, బాలురు ఖో ఖో అండర్ 14 విభాగంలో కె గౌతమ్, ఎ వరుణ్ కుమార్ చక్కని ప్రతిభ చాటి జిల్లాస్థాయికి ఎంపిక కావడం పట్ల హెచ్ఎం ఎస్ నాగేశ్వరరావు, తెలుగు ఉపాధ్యాయులు రమేష్ విద్యార్థులను అభినం దించారు. శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయు రాలు లావణ్యకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జి శ్రీనివాసులు, వి వెంకటరావు, ఎం వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, లక్ష్మీదేవి, పద్మావతి పాల్గొన్నారు.

ముస్లిం కాలనీలో విద్యుత్ ప్రమాదం

ప్రజాశక్తి - ఇంకొల్లు

గ్రామంలోని ముస్లిం పేటలో నివాసం ఉంటున్న లారీ బ్రోకర్ షేక్ బాబు గృహం విద్యుత్ ప్రమాదానికి గురైంది. ముస్లిం కాలనీ యువకులు స్పందించి బక్కెట్లు, బుంగలతో నీళ్లు చల్లి మంటలను తగ్గించారు. ఎస్ఐ సురేష్, విఆర్ఒ సురేష్ ప్రమాద స్థలానికి చేరుకున్నారు. చీరాల అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మంటలను పూర్తిగా అదుపు చేశారు. వివరాలను స్థానిక తహశీల్దారు ప్రమీలరాణికి సోమవారం అందజేశారు.

గణేషునికి భారీ లడ్డు

ప్రజాశక్తి - అద్దంకి

నాగులపాడులో తెలుగు యువత అద్యక్షులు పెంట్యాల రామాజనేయులు ఆద్వర్యంలో 19వ వార్షికోత్సవ నిమజ్జనం సోమవారం ఘనంగా నిర్వహించారు. కొల్లి బ్రదర్స్ వినాయకుని ప్రసాదంగా 162 కేజీల లడ్డు, 250 కేజీల పులిహెూ రను ప్రసాదంగా సమర్పించారు. భారీ లడ్డును చూడడానికి ప్రజలు బారులు తీరారు.

రూ.1.37 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి - రేపల్లె

సమావేశంలో ఛైర్మన్ కట్ట మంగ

పట్టణంలోని వివిధ వార్డుల్లో రూ.1.37కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఛైర్మన్ కట్టా మంగ తెలిపారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో సాధారణ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వివిధ వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణం, నూతన ఫాగింగ్ యంత్రం కొనుగోలు, కొత్తగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. 9వ వార్డు వైసీపీ కౌన్సిలర్ బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గత మూడేళ్లుగా తమ వార్డులో అభివృద్ధి పనులు జరగడంలేదని అన్నారు. టెండర్లు పిలుస్తున్నామంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారని అన్నారు. వెంటనే టెండర్లు పిలిచి తమ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. 11వ వార్డు కౌన్సిలర్ గోగినేని శోభారాణి మాట్లాడుతూ వార్డుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం ఎజెండాలోని 9 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో విశ్వనాథ గుప్తా, కమిషనర్ కె సాంబశివరావు, మేనేజర్ శివప్రసాద్, ఎఇ రోహిణి, జాన్ సామ్యూల్, మున్సిపల్ ఆర్ఐ వై ప్రసాద్, రత్నాంజలి, సానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం నిర్వహించారు. సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 12 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఇందులో ఎన్‌హెచ్ 216 మండలంలోని పెనుమూడి వద్ద ప్రహరీ గోడలు నిర్మించడం వలన ప్రమాదాలు జరుగుచున్నాయని అన్నారు. వాటిని తొలగించాలని కోరుతూ భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో ప్రభుత్వ స్థలాల్లోని మోటార్ బోర్లను తొలగించవలసిందిగా కోరారు. చలసాని రాజ్యలక్ష్మి అనువారు నిజాంపట్నం మండలం పల్లపట్ల గ్రామం నందు గల వారి భూములను ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ చలసాని రాజ్యలక్ష్మి నగరం మండలం పమిడిమర్రు గ్రామం నందు గల వారి భూములను ఆన్లైన్ చేయవలసిందిగా కోరారు. దావులూరి సుబ్బారావు అనువారు రేపల్లె మండలం ఇసుకపల్లి గ్రామం నందు తన పేరున ఎక్కువగా గల 0.84 సెంట్ల భూమిని తొలగించవలసిందిగా కోరారు. నగరం మండలం అల్లపర్రు పంచాయతీలోని బుద్దలంక బంకు ఇరువైపులా గల ఆక్రమణలు తొలగించాలని కోరారు. రెబ్బ సరోజినీ అనే మహిళ భట్టిప్రోలు మండలం ఒలేరు గ్రామం నందు లంక ల్యాండ్ నకు ఇచ్చి పట్టాను సవరణ చేయవలసిందిగా కోరుతూ వరప్రసాద్‌ను కోరారు. ఏమినేని వెంకట రమణారావు అనువారు నిజాంపట్నం మండలం దిండి గ్రామం నందు గల శ్రీ దిండి జ్ఞాన భక్త ప్రసన్న ఆంజనేయ స్వామి చారిటబుల్ ట్రస్ట్ గుడి అభివృద్ధి నిమిత్తం కొనుగోలు చేసినటువంటి భూమిని సర్వే చేసి హద్దులు చూపించవలసిందిగా కోరారు. బొలిశెట్టి ఆదిలక్ష్మి అనువారు జీడీసీసీ బ్యాంకులో రాజీవ్ మహిళా, సంఘం డ్వాక్రా గ్రూపు నందు జరిగిన అక్రమాలపై విచారణ జరిపించవలసిందిగా కోరారు. సయ్యద్ రసూల్ అనువారు రేపల్లె మున్సిపాలిటీ నందు తనకు కొత్త కరెంటు మీటర్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ మొత్తం 12 అర్జీలు అందాయని రెవెన్యూ డివిజనల్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ తెలిపారు.

వినతులు స్వీకరిస్తున్న సిబ్బంది

కొండమూరు పొలాల్లోకి వెళ్లేందుకు దారి

మా పొలాలకు దారి చూపండి

ప్రజాశక్తి - పంగులూరు

తమ పొలాల్లోకి వెళ్లేందుకు దారి లేక 50ఏళ్ల నుండి ఇబ్బంది పడుతున్నామని, అధికారులు తక్షణమే తమ భూముల దగ్గరకు వెళ్లేందుకు దారి చూపాలని మండలంలోని కొండమూరు గ్రామ రైతులు కోరుతున్నారు. కలెక్టరుకు ప్రజావేదికలో సోమవారం వినతి పత్రం అందజేశారు. కొండమూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 215, 229, 235, 227, 233, 217, 218, 219, 216ల్లో 100 ఎకరాల భూమి 30 మంది రైతులు సాగు చేసుకుంటున్నారు. ఆ భూముల్లోకి ఆ రైతులు వెళ్లాలంటే దారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత 50ఏళ్లుగా వేరే వారి భూమి గుండా వెళుతున్నారు. అయితే ఇప్పుడు ఆ దారి కూడా మూసివేశారు. దీంతో ఈ 30 మంది రైతులు పొలాలకు వెళ్ళటానికి దారి లేక ఇబ్బంది పడుతున్నామని కలెక్టరుకు పిర్యాదు చేశారు. ఈ భూములు పక్కనే సర్వేనెంబర్ 162లో ప్రభుత్వ భూమి ఉందని, ఆ భూమి మీదగా జాగర్లమూడి వారిపాలెం జాతీయ రహదారి వరకు రోడ్డు నిర్మిస్తే తాము పంట పొలాలకు వెళ్ళటానికి ఇబ్బంది లేకుండా ఉంటుందని రైతులు పేర్కొన్నారు. 162 సర్వే నెంబర్లోని ప్రభుత్వ భూమి ప్రస్తుతానికి కొంతమంది ఆక్రమణలో ఉందని, వారి ఆక్రమణ నుండి ప్రభుత్వ భూమిని తీసి, రోడ్డు నిర్మించాల్సిందిగా కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కుంచాల వెంకటరావు, జి సుబ్బారావు, కె ఏడుకొండలు, సుంకర ఆదిలక్ష్మి, సాంబయ్య, కోటయ్య పాల్గొన్నారు.

ఆయా పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - వేటపాలెం

వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడి ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ జిల్లా ఇన్చార్జి పిడి కె ఉమా తెలిపారు. సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. వేటపాలెం ప్రాజెక్టు పరిధిలో చీరాల బీసీ సెక్టర్లో, చీరాల మున్సిపాలిటీ, సాయి నగర్, బోయినవారిపాలెం, బుర్లవారిపాలెం, ఓడ రేవు, వేటపాలెం మండలంలో ఆసోధి నగర్, విగ్నేశ్వర కాలనీ, నవజ్యోతి యానాది కాలనీ, జబ్బర్ కాలనీ, లక్ష్మీపు రంలో ఖాళీలకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబర్ 1నుండి 10లోపు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం పనివేళల్లో అందజేయాలని కోరారు. ఖాళీలు భర్తీ చేసేందుకు చంద్రబాబు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్ల తెలిపారు.

వేమూరు : ఖాళీగా ఉన్న అంగనవాడి సహాయకుల పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని జి విజయలక్ష్మి తెలిపారు. జూలై 1 నాటికి 18ఏళ్లు నిండి 35ఏళ్లలోపు మహిళలు ధరకాస్తు చేసుకోవచ్చని చెప్పారు. వేమూరు5, క్యాటగిరి 87, ఓసీలకు, పెరవలిపాలెం 3, కేటగిరి 108, ఎస్సీలకు రిజర్వ్ చేయబడిందని అన్నారు. భట్టిప్రోలు మండలం పల్లెకోన5, క్యాటగిరి 83, బిసిఎ భట్టిప్రోలు 5, కేటగిరి 111, బిసి బిలకు, కోళ్ల పాలెం2, కేటగిరి 136, ఎస్సీలకు, కొల్లూరు మండలం జువ్వలపాలెం2 క్యాటగిరి 166, ఎస్సీలకు రిజర్వ్ చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు 7వ తరగతి పాసై ఉండాలని మార్కుల జాబితా సంబంధిత ధ్రువపత్రాలతో జతపరిచి దరఖాస్తులను అక్టోబర్ 10లోపు అందజేయాలని వివరించారు. దరఖాస్తుదారులు అదే గ్రామానికి చెందిన వారై ఉండాలని తెలిపారు. ఆ గ్రామ కోడలుగా ఉండి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు కలిగిన వారు అర్హులన్నారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు దరకాస్తఉ చేసుకోవాలని సూచించారు. పైన తెలిపరిచిన సమయంలోగా దరఖాస్తులు అందజేయకపోతే తదనంతరం వచ్చే దరఖాస్తులు తిరస్కరించబడునని తెలిపారు.

ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి..

కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిరంజన్

ధర్నా చేస్తున్న సంఘం నాయకులు, ఉద్యోగులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, టైం స్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె నిరంజన్ మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఉద్యోగుల పట్ల వారి విధానాలు మారడం లేదన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, కాంటినెంట్, డైలీ వేజ్, ఎన్.ఎం.ఆర్, పార్ట్ టైం, గెస్ట్, పీస్ రేట్, తదితర పేర్లతో నాన్‌పర్మినెంట్ ఉద్యోగులను నియమిస్తూ హక్కులను కాల రాస్తున్నాయన్నారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఆదేశాల ప్రకారం అనుసరిస్తూ.. ఆ విధానాలనే రాష్ట్రంలోని ప్రభుత్వాలు అమలు చేశాయన్నారు. రెగ్యులర్ నియామకాలు లేకుండా పై కేటగిరిలో నియామకాలను చేపట్టాయన్నారు. రెగ్యులర్ చేస్తామన్న హామీలు అమలు చేయలేదని చెప్పారు. సమాన పనికి సమాన వేతనాన్ని కేంద్రంలో, రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. అందరికీ సమాన పనికి సమాన వేతనం ఎంటిఎస్, రెగ్యులర్ చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ వద్ద ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సిఐటియు బాపట్ల పట్టణ అధ్యక్షులు ఒ.లక్ష్మణ రావు మాట్లాడుతూ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలకు పిలుపునిచ్చి జిల్లాలలోని కలెక్టర్ కార్యాలయాల్ని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, సిఐటియు బాపట్ల పట్టణ కార్యదర్శి జంగం శామ్యూల్, సిఐటియు నాయకులు కె.శరత్, ఏ శ్రీనివాస్‌రెడ్డి, బేబీ జాన్ తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు న్యాయం చేయాలని ధర్నా

ధర్నా చేస్తున్న వీధి వ్యాపారులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలోని సుందరయ్య భవన్ రోడ్డులో ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా తొలగించిన వీధి వ్యాపారులను ఫుట్‌పాత్‌ల మీద వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ ఒంగోలు నగర స్ట్రీట్ వెండర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, యూనియన్ నగర గౌరవాధ్యక్షులు జి.రమేష్ మాట్లాడుతూ సుందరయ్యభవన్ రోడ్డులో తొలగించిన వ్యాపారులకు ఉపాధి కల్పించాలని, అవకాశం ఉన్న చోట ఫుట్‌పాత్‌లపై తోపుడు బండ్లు పెట్టుకోనివ్వాలని విజ్ఞప్తి చేశారు. ధర్నా అనంతరం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స్ట్రీట్ వెండర్స్ యూనియన్ నగర ఉపాధ్యక్షులు ఎస్‌డి. హుస్సేన్, యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు డి కోటయ్య, ఎం.లక్ష్మీనారాయణ, సిఐటియు నగర కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

వాహనదారులకు పోలీసుల కౌన్సిలింగ్

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ప్రజాశక్తి దినపత్రికలో సోమవారం నాడు 'మైనర్లు..తగ్గించాలి జోరు..' శీర్షికన కథనం వచ్చింది. స్పందించిన మార్కాపురం పోలీసులు సోమవారం సాయంత్రం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు, పట్టణ ఎస్సై ఎం. సైదా బాబు ఆధ్వర్యంలో సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తున్న వాహనాలకు గుర్తించి వారికి చలానాలు విధించారు. అనంతరం సిఐ సుబ్బారావు మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇచ్చిన ఎడల సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏదైనా జరగరాని ఘటన జరిగితే అతని ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలు ఘటనలు అనేకంగా ఉన్నాయని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. అలాగే పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న వాహనాల యాజమాన్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు సైతం వెనకాడేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఎం.సైదాబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దామచర్లకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు

ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించిన కట్టా వెంకటేశ్వర్లు సోమవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట డిఇఇ పాండురంగా రావు, ఏఈలు శివప్రసాద్, సంతోష్, కాంట్రాక్టర్లు ఉన్నారు.
- ప్రజాశక్తి, ఒంగోలు

మద్యపానాన్ని నియంత్రించే విధంగా

మద్యం పాలసీని ప్రకటించాలి

మహిళా సంఘాల ఐక్య వేదిక డిమాండ్

మాట్లాడుతున్న రమాదేవి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రభుత్వం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తెచ్చే నూతన మద్యం పాలసీ మద్యపానాన్ని నియంత్రించే విధంగా, నేరాలను అరికట్టే విధంగా ఉండాలని మహిళా సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. నూతన మద్యం పాలసీపై సోమవారం స్థానిక ఎల్‌బిజి భవన్‌లో చర్చావేదిక జరిగింది. కార్యక్రమానికి ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అధ్యక్షత వహించారు. వివిధ మహిళా, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్యం విధానాలపై అనేక అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ లైసెన్సింగ్ విధానంలో ప్రైవేటు వ్యక్తులకు షాపులను ఇవ్వనున్నట్లు, లైసెన్స్ ఫీజుల ద్వారా రూ.2 వేల కోట్ల ఆదాయం రానున్నట్లు ప్రభుత్వ ప్రకటనలు బట్టి తెలుస్తుందన్నారు. మద్యం పాలసీని రూపొందించడంలో ప్రభుత్వ లక్ష్యం ఏమిటి? మద్యాన్ని నియంత్రించడం, నేరాలను అరికట్టడం, ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా మహిళలు, పిల్లలపై హింసను అరికట్టడం లక్ష్యంగా ఉండాలని ఆమె కోరారు. పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి బి పద్మ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలలో మద్యం పాలసీపై అధ్యయనానికి వెళ్లిన అధ్యయన బృందాలు ఇచ్చిన నివేదికను ప్రభుత్వం విడుల చేయాలని కోరారు. గత ప్రభుత్వం అనుసరించిన మద్యం పాలసీ వల్ల వచ్చిన చెడు ప్రభావాలను జనం అనుభవిస్తున్నారని, వాటిని అరికట్టే బాధ్యత ఈ ప్రభుత్వానిది కాదా అని పేర్కొన్నారు. మహిళా సమైక్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, అడ్వకేట్ కె.అరుణ మాట్లాడుతూ 21 సంవత్సరాలలోపు వాళ్లు మద్యం తాగడానికి అనుమతించకూడదని, తాగి డ్రైవ్ చేసేవారిపై, నేరాలు చేసే వారిపై, న్యూసెన్స్ చేసేవారిపై కఠిన చర్యలు ఉండాలన్నారు. మద్యం పాలసీని నియంత్రణ దిశగా, నేరాలు అరికట్టేవిధంగా, ప్రభుత్వమే అమ్మకాలు, షాపులు తగ్గించడం లక్ష్యంగా విధానాన్ని ప్రకటించాలని కోరారు. చర్చా వేదికలో పలు తీర్మానాలను మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు ఎం విజయ ప్రవేశపెట్టారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం షాపులు నిర్వహించాలని, వారంలో ఒక రోజు డ్రై డేని అమలు చేయాలని, గుడి, బడి, నివాస ప్రాంతాల మధ్య మద్యం షాపులు పెట్టరాదని, తాగుడు కారణంగా ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలలో మహిళలకు నష్టపరిహారం చెల్లించాలని, డి ఎడిక్షన్ సెంటర్లు ప్రతి పిహెచ్‌సిలో పెట్టాలని, మద్యం ఆదాయంలో వచ్చే రెండు శాతం మద్య నియంత్రణ ప్రచారానికి ఖర్చు పెట్టాలని, అధికార యంత్రాంగాన్ని, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను, మద్య నియంత్రణ లక్ష్యంగా పని చేయించాలని సమావేశం డిమాండ్ చేసింది. కార్యక్రమంలో మహిళా సంఘాల ఐక్య వేదిక నాయకులు వి మంజుల, సిహెచ్ పద్మ, ఎస్‌కె నాగూర్, బి రాజ్యలక్ష్మి, జి ఆదిలక్ష్మి, కె అనంత లక్ష్మి, బి పెద్ద గోవిందమ్మ, ఎస్‌కె అమ్మాజి, మల్లీశ్వరి, వి సుజాత, మహిళాభ్యుదయ సమితి నాయకులు కె శాంతి లత, జెవివి జిల్లా కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఏ రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల సమస్యలు

చట్టపరిధిలో పరిష్కరించాలి..

ఎస్పీ తుషార్ డూడి

ఎస్పీకి సమస్యలు చెబుతున్న అర్జీదారులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అత్యంత ప్రాధాన్యతతో ఫిర్యాదుదారుల సమస్యలు చట్టపరిధిలో పరిష్కరిస్తామని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి సమస్యలను స్వయంగా ఎస్పీ కి విన్నవించుకున్నారు. సమస్యలు క్షుణంగా విని, అర్జీలను పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కరించి భాదితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. వివిధ సమస్యల పరిష్కారం కొరకు పోలీస్ స్టేషన్లు/కార్యాలయాలకు వచ్చే పిర్యాదుదారులతో పోలీసు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి చట్ట పరిధిలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. మొత్తం 46 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలు విన్నవించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, సిఐ యు.శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

'వెలిగొండ' నిర్వాసితులను ఆదుకోవాలి

- ప్రాజెక్టును కృష్ణా జలాలతో నింపాలి - వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్

ధర్నా చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి-మార్కాపురం

'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' ఎప్పుడో పూర్తవాల్సి ఉందని, ప్రాజెక్టు పనులు ప్రారంభమై మూడు దశాబ్దాలు కావచ్చినా... నేటికీ ప్రాజెక్టు పనులు పెండింగ్‌లో ఉన్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులను మెరుగైన ప్యాకేజితో ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వానికి గుర్తు చేశారు. ప్రాజెక్టులో కృష్ణా జలాలను నింపి ఈ ప్రాంతంలో చితికిపోయిన రైతాంగాన్ని, రైతు కూలీలను ఆదుకోవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం ఉదాసీన వైఖరిని నిరసిస్తూ వ్యకాస ఆధ్వర్యంలో మార్కాపురం కోర్టు సెంటర్‌లో సోమవారం ధర్నా జరిగింది. ముఖ్యఅతిథిగా వెంకటేశ్వర్లు మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రాధాన్యత ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. ఈ ప్రాంతంలో వర్షాధారంపై వ్యవసాయం ఆధారపడిందన్నారు. వ్యవసాయం అనుకూలంగా లేదన్నారు. నీటి వనరులు లేక పంటలు చేతికి అందే దశలో ఎండిపోవడం జరుగుతోందన్నారు. ఈ కారణంగా రైతులు, వ్యవసాయ కార్మికులు దెబ్బతింటున్నారన్నారు. రైతు బాగుంటే... కూలీలు బాగుంటారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, కె.జి.మస్తాన్, వెల్లంపల్లి ఆంజనేయులు, కంకణాల వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు, జమ్ముల నాగరాజు, బి.కాశయ్య, వై.యేసు, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.